
# రామాయంపేటలో విజయవంతమైన సైన్స్ డే

- **300 కి పైగా ప్రదర్శనలు..**

**రామాయంపేట, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శనివారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ ...రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాదికారి శ్రీనివాస్ గుప్తా,మండల రెవెన్యూ తాసిల్దార్ రజిని కుమారి, డాక్టర్ తిరుపతి సైన్స్ ఎగ్జిబిషన్ నీ ప్రారంభించారు. వచ్చిన అతిథులు మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని,వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని ,ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది? ఏ విధంగా పనిచేస్తుంది... అనేటువంటి ఆలోచనలతో ఉన్న వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని తెలిపారు. తరగతి గది పుస్తకాలలో చదువుకున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారు.అలానే సైంటిఫిక్ థింకింగ్ ఎలా చేయాలో ఉదాహరణ ల తో విద్యార్థులు వివరించారు.విద్యార్థిని విద్యార్థులు 300 కు పైగా సైన్స్ ఎగ్జిబిట్లను లను ప్రదర్శించారు. ఇందులో భాగంగా AI డాక్టర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది ...అంటే చెట్టుకి వచ్చే రోగాలను ముందుగానే గుర్తించడం ....చెట్టుకి ఎంత నీరు కావాలి? ఎలాంటి మందులు వేయాలి ఆ చెట్టు ఏ







చెట్టు అనేది సైంటిఫిక్ నేమ్స్ దాని కాలం ఎంత అనే విషయాలన్నింటినీ వివరిస్తుందన్నారు. రోబో , చంద్రయాన్ 3 , చంద్రమండలం, ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్ ,చేనేత పనివారు కుమ్మరి, కమ్మరి ,బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుంది . టాకింగ్ రోబో ,డయాలసిస్ సిస్టం, డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష హ్యాండ్ వాష్, , రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం , కత్తిరించే మిషన్లు ,రైలు ప్రమాదాల నివారణ , ట్రాఫిక్ సిగ్నల్స్, ,పర్యావరణ కాలుష్యం ని నియంత్రించే ప్రదర్శనలు తక్కువ ఖర్చు తొ చేసిన వాషింగ్ మెషిన్ నీ విద్యార్థులు ప్రదర్శించారు. తాసిల్దార్ రజిని కుమారి మాట్లాడుతూ పిల్లలు చాలా చక్కటి నమూనాలు చేశారని ఆదిమానవులు నివశించే గుహ, వ్యవసాయము ప్లాస్టిక్ నివారణ ఏఐ డాక్టర్ ,గేమింగ్ విధానంలో మంచి ఆహారాన్ని తీసుకుంటే నిచ్చెన ఎక్కి పైకి వెళ్తారని ,ఆరోగ్యం ఆయుష్షు పెరుగుతుందని, చెడు అలవాట్లు జంక్ ఫుడ్ శీతల పానీయాలు లాంటివి తాగితే మ్యాగీ పాస్తా ఇలాంటి ఆహారాన్ని తింటే కైలాసం లో పాము మింగినట్టుగా కిందికి వెళ్తారని చక్కగా వివరించడం జరిగింది ఇది చాలా బాగా ఉందని పిల్లలని మెచ్చుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ గురించి వివరించారు. ఎప్పుడు ,ఎక్కడ ,ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని గాలి నీరు, నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని కాలుష్యం లేకుండా చూసుకోవాలని ప్లాస్టిక్ నివారించాలని చెప్పడం జరిగింది . పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ మంజీర పాఠశాలలో ప్రతి సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు .విద్యార్థుల యొక్క ఆలోచనలు రేకెత్తించడం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని, వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసి గొప్పగా అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ,ప్రిన్సిపల్ సురేష్ కుమార్ , మౌనిక మీనా, సౌమ్య,సుధాకర్, , శ్రీశైలం,సాగరిక రమ్య , శ్రీనీత అనీల్ తదితరులు పాల్గొన్నారు...

# ఏడుపాయల జాతరలో తాత్కాలిక షాపుల పేరిట వసూళ్లు

- **గ్రామపంచాయతీ రసీదులతో వేల రూపాయలు సేకరణ**
- **సర్పంచ్‌కు సమాచారం లేకుండానే డబ్బుల వసూళ్లు గ్రామసభలో వివాదం**

**పాపన్నపేట్ ఫిబ్రవరి 28 ,(సిరి న్యూస్)**




ఏడుపాయల జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే తై బజార్‌లో తాత్కాలిక షాపుల పేరుతో గ్రామపంచాయతీ భారీగా వసూళ్లు చేస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. మూడు రోజులపాటు నిర్వహించే ఈ తాత్కాలిక షాపులకు షాప్ పరిమాణాన్ని బట్టి రూ.400, రూ.500, రూ.1000 వరకు వసూలు చేసినట్లు షాప్ నిర్వాహకులు వెల్లడించారు. వసూలు చేసిన మొత్తానికి గ్రామపంచాయతీ అధికారిక రసీదులు ఇచ్చినట్టు తెలిపారు. ఈ అంశంపై ప్రశ్నించగా నాగుసానిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి భాను కుమార్ వసూళ్లు జరిగిన విషయాన్ని అంగీకరించారు. వసూలు చేసిన డబ్బులను ఎస్‌బీఐ బ్యాంకులో గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అవసరాల నిమిత్తం ఆ ఖాతా నుండి డ్రా చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు. అయితే, ఈ వసూళ్ల విషయం గ్రామ సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు తెలియజేయకపోవడం వివాదానికి దారితీసింది. గ్రామసభలో సర్పంచ్ దండం సుశీల దుర్గయ్య, వార్డు మెంబర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వసూళ్ల గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. గ్రామపంచాయతీ నిర్ణయం లేకుండా ఇలా వసూలు చేయడం సరైంది కాదు అని



వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గ్రామస్తులు ప్రశ్నించగా, ప్రతి సంవత్సరం వసూలు చేస్తారు. మా పైఅధికారుల సూచనతోనే నేను కూడా ఈ సంవత్సరం వసూలు చేశాను అని కార్యదర్శి సమాధానం ఇచ్చారు. అయితే గతంలో ఎంత వసూలు చేశారనే వివరాలు అడగగా, ఆ వివరాలు నాకు తెలియదు అని తెలిపారు. ఇప్పటివరకు 66 మంది తాత్కాలిక షాపుల నిర్వాహకుల నుంచి మొత్తం రూ.27,100 వసూలు చేసి ఎస్‌బీఐ బ్యాంకులో జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయ పరిధిలోని చల్మకుంట ప్రాంతంలో ఈ వసూళ్లు జరిగాయని వివరించారు. ఈ పరిణామంతో గ్రామంలో చర్చలు ముదురుతున్నాయి. అధికారిక నిర్ణయం లేకుండానే వసూళ్లు జరగడం, సర్పంచ్‌కు సమాచారం లేకపోవడం వంటి అంశాలు పలు విమర్శలకు దారితీస్తున్నాయి. గ్రామస్థులు పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

# మెదక్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి

- **జిల్లాఇంచార్జి ,కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మెదక్ ప్రతినిధి,పిబ్రవరి28(సిరి న్యూస్ :** మెదక్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి నీ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ, ప్రజాప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..తన శక్తి వంచనతో అహర్నిశలు పనిచేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు.

